జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :224 పేజీలు 8 వెల : 5 ఆదివారం 24 మే 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489

దేశంలో పెరుగుతున్న చిన్నారుల
అదృశ్యం కేసులు
చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన
కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి
అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం

2లో..

రప్పారప్పా అంటే తోక కట్ చేస్తాం
వైసిపికి సిఎం చంద్రబాబు హెచ్చరిక

గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత
ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
ఆరోగ్యమే మనకు అసలు సిసిలు సంపద
యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి
ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని
కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు

2లో..



ఎన్డీయే కూటమి అని సీఎం అన్నారు. జగన్ నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్పచ్రారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు.

వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్టలో సిఎం పర్యటన
రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ

2లో..

గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

జూనియర్ కాలేజీల్లో మహద్యాహ్న భోజనం
గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు
తెలంగాణ కేబినేట్కీలక నిర్ణయం

పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది.

2లో..

భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో
సహకారం
అమెరికాకు భారత్ కీలక భాగస్వామి

తెలంగాణ ఎండల తీవ్రతపై ప్రభుత్వం అలర్ట్
వడదెబ్బకు 16 మంది మృతి చెందినట్లు గుర్తింపు
మృతుల కుటుంబాలకు 4లక్షల చొప్పున పరిహారం
పరిస్థితిపై అధికారులతో మంత్రి పొంగులేటీ సమీక్ష

నిప్పుల కొలిమి

తెలుగు రాష్ట్రాల్లో మండుటెండలు
కొత్తగూడెంలో అత్యధికంగా 47 డిగ్రీలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీలు నమోదైంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో.. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో శనివారం 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

జగన్ కుటుంబ రాజకీయం
అందరికీ తెలిసిందే

2లో..

ఇప్పుడేమో అహింసావాదిలా పోజులు కొడుతున్నాడు
వారు ఎన్ని హత్యలు చేశారో రాయలసీమ గడపగడపకూ తెలుసు
జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్

2లో..

వైఎస్ కుటుంబానిది
రక్త చరిత్ర
ఫ్యాక్షన్ రాజకీయాలు వారితోనే మొదలు
జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్



వరుసగా మూడోసారి
పెట్రో ధరల పెంపు

2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

హరీష్ రావువి పగటి కలలు

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని [illegible]జలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ పక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది.

2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణెళిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.

ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే

అమరావతి: గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చురకలు వేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీని ఢీకొన్న క్రూజర్..ఐదుగురు దుర్మరణం

బెంగళూరు: కర్ణాటకలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాడ్లాపూర్ సమీపంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వేగంగా వెళ్తున్న క్రూజర్ వాహనం ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లాడ్లాపూర్ దగ్గర లారీని క్రూజర్ వాహనం ఢీకొట్టడంతో ఐదుగురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మృతులను క్యాష్వార్, హుస్సేన్, అలీ, రసూల్, ఫాతిమాగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రూజర్ వాహనం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక్కసారిగా కుటుంబంలోని ఐదుగురు మృతిచెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

హైదరాబాద్: వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు నిరుద్యోగ యువతకూ మంత్రిమండలి గుడ్ న్యూస్ చెప్పింది. కరీంనగర్ జిల్లా గంగాధరలోని డిగ్రీ కళాశాలలో నియామకాలకు పచ్చజెండా ఊపింది. 20 రెగ్యులర్ టీచింగ్ పోస్టులు, 6 నాన్ టీచింగ్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన మరో 3 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మహబూబాబాద్ జిల్లా కె.సముద్రం అగ్నిమాపక కేంద్రానికి సంబంధించి 18 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు.

యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

హైదరాబాద్:దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్స్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.

భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.?

వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు



న్యూఢిల్లీ: పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు ఓ ప్యాట్రన్ ఫాలో అవుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు నాలుగు రోజులకు ఒకసారి పెంచటం జరిగింది. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరల పెంపు మధ్య 4 రోజుల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన అంశంపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును రాత్రి టైంలో అనౌన్స్ చేసేవాళ్లు.. రేపటి ఉదయం పత్రికల్లో ఆ వార్త వచ్చేసింది. ఇప్పుడు ఈ విధానం మారింది. అర్థరాత్రి తర్వాత.. తెల్లవారుజామున ధరల పెంపు ప్రకటన చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల సమయంలోనే ఈ వార్త జనానికి తెలుస్తుంది. పెంచిన ధరలు ఈ ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయని ప్రకటిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు అనేది టీవీల్లో, సోషల్ మీడియాలో చూసి మాత్రమే జనం తెలుసుకుంటున్నారు.

వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

అమరావతి: ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు.

గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

చిత్తూరు: ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

చిత్తూరు: 'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. రప్పారప్పా రంకెలు.. జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా..సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటులేదని సీఎం అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు.. తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు.. ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి.. పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది. ఎన్డీయే కూటమి అని సీఎం అన్నారు. జగన్



నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు.

ఏపీ అభివృద్ధిని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతిపై గొడ్డలి వేటు వేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని విమర్శించారు. అసత్య ప్రచారాలతో జగన్ అండ్ కో లబ్ది పొందాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? అని ప్రశ్నించారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకో నాటకమాడుతున్నారని విమర్శించారు.

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో కలిసి శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపూర్‌లో రూ.7.50 కోట్ల (రూ.5 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, అదనంగా మరో రూ. 2.50 కోట్ల) వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా సమాఖ్య భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ భవన నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ మ్యాప్‌ను పరిశీలించి, జరుగుతున్న నిర్మాణ పనులను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం వద్ద నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్మించాలని, అలాగే కాంపౌండ్ వాల్ మరియు ఎలివేషన్ పనులను ఆకర్షనీయంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి హామీ ఇచ్చారు.అలాగే భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య రవి యాదవ్, ఎల్ఐసి కృష్ణ, పంచాయతీ రాజ్ ఈ ఈ విజయ్ మోహన్, డి ఈ లక్ష్మి నారాయణ, ఏ ఈ భాస్కర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

బక్రీద్ పండగ సమయంలో జంతు బలులు నివారించాలి

అధికారులకు వినతిపత్రం సమర్పించిన వి.హెచ్.పి, బి.జె.పి నాయకులు

ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో జంతు బలులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మురళీకృష్ణ,సహా కార్యదర్శి బి.శ్రీనివాసులు,జిల్లా సహా కార్యదర్శి శ్రీ రంగా, జిల్లా గోరక్షక్ ప్రముఖ్ శ్రీరాములు, బిజెపి అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ తొగట నరసింహులు, పట్టణ బిజేపి అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ, పట్టణ సి.ఐ, రూరల్ సి.ఐ, తహసీల్దార్‌లను కలిసి పండుగ సమయంలో శాంతిభద్రతలు కాపాడాలని, చట్ట విరుద్ధంగా జంతువులను బహిరంగంగా వధించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. జంతు బలుల వల్ల ప్రజల్లో అసౌకర్యం, పారిశుధ్య సమస్యలు తలెత్తే అవకాశముందని, చిన్నారులపై మానసిక ప్రభావం పడే ప్రమాదం ఉందని బీజేపీ,వి.హెచ్.పి నాయకులు పేర్కొన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.జే పీ నాయకులు ఉప్పర వెంకటేశ్వర్లు ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న బిజెపి సీనియర్ నాయకులు, గణప వీరేష్ పట్టణ సీనియర్ నాయకులు, అయ్యపు రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఈరన్న గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు, నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శి, ఎల్ వి. వెంకట శర్మ సీనియర్ నాయకులు, కురువ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు

బహుజన రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర పట్టణ సీఐని మర్యాదపూర్వకంగా కలిశారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కంబగిరి రాముడుని బహుజన సేన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ప్రజలకు అందుబాటులో ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పని చేయాలని కోరారుఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, టిడిపి నాయకులు రాజేష్, మాల మహానాడు సీనియర్ నాయకులు రాజోలప్ప, బహుజన సేన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుకు జిల్లా అధికారుల సమిష్టి ప్రయాణం

"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో బస్సుల వినియోగంతో వినూత్న సందేశం

ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, మే 23 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు.శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులే ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ మరియు మండల స్థాయి అధికారులు తమ తమ వ్యక్తిగత వాహనాలలో కాకుండా, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమం కింద ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు లేదా పర్యటనల సందర్భాల్లో పలువురు అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల, మే 23:- ఉదయం న్యూస్ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" శనివారం నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ఘనంగా ప్రారంభమైంది. నంద్యాల పట్టణంలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన గాంధీ చౌక్ లో గల కూరగాయల మార్కెట్ పరిసరాలలో ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మంత్రివర్యులు స్వయంగా చేతిలోకి చీపురు పట్టి, మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలలో యు ఎల్ బి నేటి (మే 23) నుండి జూన్ 20, 2026 వరకు నెల రోజుల పాటు ఈ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. పట్టణాల్లోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలు (డ్రైన్లు) మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే మార్కెట్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే ఈ వినూత్న కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. "శుభ్రమైన రోడ్లు - శుభ్రమైన డ్రైన్లు - స్వచ్ఛమైన పరిసరాలు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని, నంద్యాల పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు పురపాలక అధికారులు, సిబ్బంది, వ్యాపారస్తులు మరియు స్థానిక ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించి భాగస్వాములు కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.ఈ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలి

బీసీ రిజర్వేషన్లపై సమగ్ర వివరాలు సేకరించాలి

గ్రామసభల్లో సర్వే వివరాల ప్రదర్శనకు ఏర్పాట్లు

బీసీ సంఘాల నుంచి వినతులు స్వీకరించిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

నంద్యాల, మే 23 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధ్యయనం నిర్వహిస్తున్న నేపథ్యంలో... బీసీ సంఘాల నాయకుల నుంచి వినతిపత్రాలను డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి డి.సి.ఎస్. రాజు, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని బీసీ జనాభాకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను సేకరించాలని అధికారులను సూచించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విశ్వసనీయమైన డేటాను సిద్ధం చేయాలన్నారు. కులగణన ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీలు సహా వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు ఎన్ని స్థానాలు రిజర్వ్ చేయబడ్డాయి, వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి, అలాగే అన్‌రిజర్వ్డ్ కేటగిరీల్లో బీసీలు ఎంతమంది ఎన్నికయ్యారు అనే వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. కులగణనకు సంబంధించిన డేటా మైగ్రేషన్ విజయవంతంగా పూర్తయిందని అధికారులు తెలియజేయగా, సర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతతో నిర్వహించాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశించారు.

సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం వచ్చే వారం రోజుల్లో సూపర్ చెక్ నిర్వహించి, తనిఖీ నివేదికలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అధికారులను సూచించారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బీసీ కులాల కవరేజ్ ఎలా ఉందన్న అంశంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ కులాలకు చెందిన విద్యార్థుల నమోదు వివరాలు (ఎన్‌రోల్‌మెంట్) సేకరించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన వివరాలను త్వరలో గ్రామసభల్లో ప్రదర్శించి ప్రజల ధృవీకరణకు ఉంచనున్నట్లు తెలిపారు. పేర్లు, విద్యార్హతలు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సవరించుకునే అవకాశం కల్పించి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియ తప్పనిసరిగా చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎస్‌డీ శాఖ ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించి జిల్లాలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించేందుకు డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ

-పదిలో ప్రతిభావంతులకు యుటిఎఫ్ అభినందన

బద్వేలు ఉదయం ప్రతినిధి

బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు పేర్కొన్నారు.శనివారం ఉదయం రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో యుటిఎఫ్ రాజంపేట మండల అధ్యక్షులు జి.నాగేంద్ర అధ్యక్షతన ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి మెమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బి.లక్ష్మీరాజా, మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి నూతన ఒరవడిని సృష్టించారని పేర్కొన్నారు. సరైన అవకాశాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అద్భుతాలు సృష్టించగలరన్నారు. పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికలతో పాటు, ఉపాధ్యాయుల ప్రత్యేక కృషి ప్రశంసనీయమైనదన్నారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో జీవిత లక్ష్యాన్ని సులభంగా చేరుకుంటారన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి ప్రభుత్వ పాఠశాలల పట్ల కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నచూపు చూస్తున్నారని, ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు వారికి కనువిప్పు కావాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచార ఆర్భాటంతో విద్యార్థులను ఆకర్షిస్తూ, ఫీజు పేరుతో లక్షలాది రూపాయలను దోచుకుంటున్నారన్నారు. సాధించిన ర్యాంకులు, పాసైన వారి వివరాలను మాత్రమే ప్రచారం చేసుకుంటారే తప్ప, ఫెయిల్ అయిన విద్యార్థులు వివరాలను ప్రకటించే ధైర్యం కార్పొరేట్ విద్యాసంస్థలకు లేదని వారు పేర్కొన్నారు.రాజంపేట డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎల్.నాగయ్య, రాజంపేట మండల విద్యాశాఖ అధికారి డి.సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సాధించిన పరీక్షా ఫలితాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచేవిగా ఉన్నాయన్నారు. బోధనలో నైపుణ్యం, వృత్తిలో అనుభవం, తగిన విద్యార్హతలు కలిగిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే చక్కగా బోధించగలరనే విశ్వాసం ఈ ఫలితాల ద్వారా మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే అద్భుత అవకాశాలు వారి సొంతమని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా సామాగ్రి, నాణ్యమైన భోజనం తోపాటు, సమరూప దుస్తులు అందజేస్తున్నారని, భవిష్యత్తులో కృత్రిమ మేదో ఆధారిత విద్య అందుబాటులోకి వస్తున్నదన్నారు. ప్రజలు కార్పొరేట్ మోజులో పడి లక్షలాది రూపాయలు నష్టపోకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం నిరంతరం పాటుపడుతున్న యుటిఎఫ్ కృషి శ్లాఘనీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు.యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.హరి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.వెంకటసుబ్బయ్య, సి.వి.రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.చెంగల్ రాజు మాట్లాడుతూ యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతి ఏడాది మోడల్ పేపర్స్ ను రూపొందించి, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను పొందడానికి దోహదపడుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం సైతం చిత్తశుద్ధితో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.పరిమళ, ఎస్.సుహాసిని, శివరామ్ ప్రసాద్, కె.వెంకటసుబ్బయ్య, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి కె.శివయ్య, ట్రెజరర్ కె.శివకుమార్, సహాధ్యక్షులు ఎస్.వినోద్ కుమార్, గౌరవాధ్యక్షులు పి.సాంబశివరావు, నాయకులు యు.వెంకటసుబ్బయ్య, పి.రవిచంద్ర ప్రసాద్, ఎం.రమణయ్య, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల హక్కుల కోసం చైర్మన్ పార్వతమ్మ పోరాటం....

కర్నూలు :- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల అభివృద్ధే దేయంగా కృషి చేస్తున్నారు.రాష్ట్రంలో (కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు,) పంచ వృత్తులుగా పిలవబడి రాష్ట్రంలో బీసీ- బి (21) విశ్వబ్రాహ్మణుల కులముగా గుర్తించబడి ఉన్నదన్నారు. నేను నా పదవి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా స్వీకరించిన నాటి నుంచి రాష్ట్ర పర్యటనలో వివిధ జిల్లాలు నియోజకవర్గాలలో పర్యటించాను విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థితిగతులపై అనేక వృత్తి సంఘాల నాయకులు, ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గత ప్రభుత్వంలో వెనుకబాటు గురైన విధానాల పై నాకు నివేదికలు,వినతి పత్రాల, ద్వారా సమస్యలు గురించి తెలియజేశారు, గత ప్రభుత్వ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ముఖ్య నాయకులకు సమస్యలు గురించి తెలియజేసిన కానీ నేటికీ అవి నెరవేరలేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చట్టసభల్లో మా విశ్వబ్రాహ్మణ కులానికి ప్రాతినిధ్యం లేకపోవటమే కారణం వాటన్నిటిని పరిశీలించి క్రోడీకరించి,డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (ఐఏఎస్)రిటైర్డ్ వారికి విశ్వబ్రాహ్మణ కులానికి న్యాయమైన రాజ్యాంగ పరంగా చెంద వలసిన హక్కుల కోసం వినతి పత్రం ద్వారా తెలియజేసారు. రాష్ట్ర జనాభాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆరవ అతిపెద్ద బీసీ వృత్తి కులాలుగా ఉన్న స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్ కల్పించాలని మరియు చట్టసభల్లో 2 ఎమ్మెల్యేలు,1 ఎమ్మెల్సీ, 1 ఎంపీ,సీట్లు కేటాయించి, రాజ్యాంగబద్ధమైన (రిజర్వేషన్)హక్కు కల్పించి, రాజకీయ పదవులలో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి ఆర్థికంగా, సామాజికంగా విశ్వబ్రాహ్మణ కులాలు ఎదుగుదలకు అవకాశం కల్పించాలన్నారు. కుల దూషణలు(చారి, పప్పుచారు, కంసాలి వాడు,హంసలోడు, హౌసల) అనే పదాలను నిషేధించాలని ఆలా అన్న వారిని లేదా ఆ పదాలతో దూషించిన వారిని బీసీ క్రిమిలేయర్ చట్ట ప్రకారం శిక్ష అర్హులుగా చట్ట సవరణ చేసి మా విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడి, మా హక్కులను కాపాడాలన్నారు. మానవ దైనందిన జీవితంలో ప్రతి విషయంలోనూ మా యొక్క విశ్వబ్రాహ్మణ కులవృత్తులతో మమేకమై ఉన్నటువంటి అన్ని పనులను ఎటువంటి సంకోచం లేకుండా అన్ని వర్గాల వారు ఉపయోగించుకుంటూనే ఉంటారు. కానీ గత ప్రభుత్వంలో మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ముఖ్యమైన దేవస్థానాల పాలకమండలిలో సమాజంలో ఉన్నటువంటి అనేక సంస్థలలో మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సవతి తల్లి ప్రేమను వలకబోస్తు వచ్చారు. నేటి మా ప్రభుత్వం ఆదరణ త్రీ పథకం ద్వారా మరియు మీవీజు స్కీం ద్వారా ఆర్థిక మరియు వృత్తిపరంగా అభివృద్ధి చేయుటకు కృషి చేయుచున్నది, గత ప్రభుత్వం ఆరవ అతిపెద్ద బీసీ కులంగా ఉన్న మాకు అతి తక్కువ జనాభా ఉన్న కులాలకు ఇస్తున్నటువంటి కనీస ప్రాముఖ్యత ఇవ్వకపోవడం మాపై చూపిస్తున్నటువంటి వివక్ష గా మా విశ్వబ్రాహ్మణుల మనోగతం, గుర్తించి తగు నిర్ణయంతో న్యాయం చేయాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తెలియజేసారు.

పెద్ద వంకే శ్మశానంగా మారిన వైనం

రోల్లపాడు గ్రామం నందు స్మశాన వాటిక కోసం ఆర్డీవోకు వినతి పత్రం అందజేత.

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామ పంచాయితీ లోని రోల్లపాడు గ్రామంలో స్మశాన వాటిక లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో స్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో చనిపోయిన వారికి పూడ్చి పెట్టడానికి చోటు లేక గ్రామం పక్కనగల పెద్దవంకలోనే అంత్యక్రియ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్ పత్తికొండ ఆర్డిఓ ఓబులేసుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం ఏర్పడిన నాటి నుండి స్మశాన వాటిక లేకపోవడంతో,గ్రామస్తులు తప్పనిసరి పరిస్థితుల్లో ఊరికి ఆనుకొని ఉన్న పెద్ద వంకలోనే మృతదేహాలను పూడ్చిపెడుతున్నారు.అయితే ప్రతి వర్షాకాలం వచ్చే వరదలకు ఆ సమాధులు పూర్తిగా కొట్టుకుపోయి,ఆనవాళ్లు కూడా మిగలడం లేదని,చనిపోయిన మా వారి సమాధిపై పూలు వేద్దామన్నా స్థలం ఉండట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో దాదాపు 55 ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వానికి అర్జీల రూపంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎలాంటి ఫలితం లేదని ఆయన తెలియజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి స్మశాన వాటిక కొరకు తమకు కేటాయించాలని ఆయన ఆర్డిఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, వీఆర్వోలు రంగన్న,రాజేశ్వరి,రోల్లపాడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియా పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించారు..గ్రామాలు, పట్టణాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ ఒక్కో సమస్యను శ్రద్ధగా విని వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్ వంటి అనేక సమస్యలపై స్పందిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి సమస్య పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,తాలూకా చుట్టూ పక్క గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

రూరల్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రేమన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ గా బాధ్యతలు స్వీకరించారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రేమన్న డ్యూటీ ఎంతో సక్రమంగా పనిచేస్తారు గతంలో కూడా రూరల్ గా కానిస్టేబుల్ గా పనిచేస్తూ ప్రజలమానాలు పొందారని తెలిపాడు పట్టణ ట్రాఫిక్ కానిస్టేబుల్ గా విపరీతమైన ఎండలో కూడా వృత్తి ముఖ్యమని సిన్సియర్ పని చేస్తాడు అందుకోసమే ఆయన అందరితో స్నేహపూర్వకంగా ఉంటాడు తన తోటి పనిచేసే వారు కూడా సిన్సియర్గా చేయాలని చెప్తూ ఉంటాడు వృత్తి ముఖ్యం అంటాడు ప్రేమన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు అంటే ఆయన చేసిన ఏరియాలో ఎటువంటి ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తుంటాడు ట్రాఫిక్ పైన ఉన్న ధ్యాస పక్కన ఎక్కడ చూడడు ఇతరులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టేవాడు కాదు ప్రేమ్అన్న మనస్తత్వం అటువంటిది ప్రేమన్న సిన్సియర్ డ్యూటీ కి పై పదవులు పొందాలని తెలిపారు

అంగరంగ వైభవంగా పారంభం అయినా అధిక జ్యేష్ట మాసం మాసం పూజా కార్యక్రమం

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందుఅధిక జ్యేష్ట మాసం ప్రారంభంతో వైభవంగా హోమం,అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,స్వామి వారికి చిల్లుకురి మురళి క్రిష్ణ రెడ్డి ధర్మపత్ని హరిత గార్లు గంట బహుకరించడం జరిగినది,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శుక్రవారం 29/05/2026 వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కావున స్వామి కి ప్రత్యేక అభిషేకం హోమం ఉంటుంది,అలాగే స్వాతి నక్షత్ర కంకణం లక్ష్మి అమ్మ వారి గంధం అచ్చు స్వామి తాంబూలం అందిస్తారు అని తెలిపారు,అలాగే శనివారం పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలాగే స్వామి వారికి అలంకరణ కూడా ఉంటుంది అన్ని శనివారం పౌర్ణమి చాలా అరుదు గా వస్తుంది అని అలాగే విష్ణు దేవుని కి ప్రీతికరం రోజు శనివారం కనుక స్వామి వారి అభిషేకం లో పాల్గొన స్వామి వారిని దర్శించటం వలన నవ గ్రహ శాంతి,చీడ,పీడ గ్రహ దోషాలు తొలగిపోయి ధన ప్రాప్తి,ఋణ విముక్తి,కళ

శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.

హొళగుంద, ఉదయం న్యూస్ న్యూస్:

మండల కేంద్రంలో స్థానిక 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి,కోట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ముందుగా ఉదయం నుంచి స్వామివారికి జలభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ ,దేవునికి పెద్ద ఎత్తున పూల మాలతో అలంకరించారు.అలాగే భక్తులు అనుకున్న మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవాలయనీకి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాలల హక్కులను పరిరక్షిద్దాం -- యువజన సంఘాలకు శిక్షణ

హోళగుంద ఉదయంన్యూస్

మండలంలో కేంద్రంలో శనివారం కార్యాలయంలోఎం.వి. ఫౌండేషన్. ఆధ్వర్యంలో "బాలల హక్కులను పరిరక్షిద్దాం" అనే అంశంపై యువజన సంఘాలకు 1వ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, వాలంటీర్లు, సామాజిక కార్యకర్తలు పెద్ద కార్యక్రమ ప్రారంభంలో పాల్గొన్న వారందరికీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఎం.వి. ఫౌండేషన్. స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తోందన్నారు. బాల కార్మిక వ్యవస్థ ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతుండటం ఆందోళనకరమని తెలిపారు. పని చేస్తున్న పిల్లలను గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

శిక్షణలో భాగంగా పిల్లల సమస్యలు, వారి సామాజిక పరిస్థితులు, సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో యువజన సంఘాలను ఏర్పాటు చేసి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,

"పిల్లలను పనిలో కాకుండా బడిలో చూడాలి. ప్రతి పిల్లవాడికి చదువు హక్కు ఉంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే మన లక్ష్యం" అని తెలిపారు.

కార్యక్రమంలో బాలల ప్రధాన హక్కులైన జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కులపై వివరణ ఇచ్చారు. అలాగే ఐక్యరాజ్యసమితి 1989లో ఆమోదించిన బాలల హక్కుల ఒప్పందం గురించి వివరించారు.

గ్రామ యువత ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున యువకులు శిక్షణలో పాల్గొన్నారు. యువకులు చివరిగా ఎం.వి ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్ సార్ కు యువతులు ఆయనను పూలమాలతో సత్కరించారు ఇదేవిధంగా తమ తమ గ్రామంలో బడి పిల్లలను బడిలు చూసే లాగా బాల కార్మికులను నిర్మించలేకుండా ప్రయత్నిస్తామని మాటతో ముగించడం జరిగింది. అదేవిధంగా ఏ వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవ నాయక్ మరియు విలేజ్ ఆర్గనైజర్స్ విజయ్ ,భారతి, మల్లేశ్వరి, సేకన్న , మౌలాసాబ్ ఈ కార్యక్రమానికి ఎంతో కృషి చేశారు

చివరిగా బాలల హక్కుల ఉల్లంఘనలు గమనించిన వెంటనే 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని నిర్వాహకులు సూచించారు.

పేద ప్రజలకు అండ సిపిఐ జెండా

పేద ప్రజలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు పోరాటం ఆగదు

నంద్యాల .మే 23 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి నందమూరి నగర్ లోని ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్ సా అధ్యక్షతన నిర్వహినంతరం 37 వ వార్డు సచివాలయ అధికారి వాసవి గారికి .వీఆర్వో వెంకటేశ్వర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో దాదాపు 350 ఇంటి స్థలాల వ్యక్తిగత అర్జీలు 37 వ వార్డులో ఇప్పించడం జరిగింది ఇంతవరకు అతిగతి లేదు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు అబ్దుల్ జమాల్. రహిజా. పర్వీన్. హుస్సేన్ బి. హబీబున్. పై రోజా. తో పాటు 40 మంది పాల్గొనడం జరిగింది

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఘనంగా స్వాగతం పలికిన తుగ్గలి నవీన్ రెడ్డి

పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:

నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి నవీన్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం రోజున పత్తికొండ మండలంలోని చక్రాల గ్రామానికి చెందిన ఆర్.ఎస్.ఎస్ సంఘ మిత్రుడు సుధాకర్ కలవడానికి వచ్చిన ఆయనను బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయన చక్రాల గ్రామంలో తమ ఆర్ఎస్ఎస్ సంఘ మిత్రుడు సుధాకర్ ను కలిశారు.కేంద్ర మంత్రిగా ఉంటూ తమ సంఘ మిత్రుడిని గుర్తుంచుకొని కలవడానికి రావడం చాలా గొప్ప విషయమని బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.అనంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు నరేష్,లక్ష్మన్న,శంకర్ బాబు,బిజెపి నాయకులు దండి మల్లికార్జున,రామ్మోహన్, సిసి రంగన్న,మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్,భాస్కర్ రెడ్డి,బ్రహ్మయ్య,చక్రాల గ్రామ ప్రజలు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి పాలమూరులో గాలివాన బీభత్సం

పిడుగుపాటుకు ఒక వ్యక్తి, రెండు పశువుల మృతి

మహబూబ్ నగర్: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గాలి,వాన బీభత్సం సృష్టించింది. పలు ప్రాంతాల్లో చెట్లు నేల కొరగగా ,అచ్చంపేటలో పిడుగుపాటుకు రెండు పశువులు మృతి చెందాయి. నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలం గోవిందాయిపల్లిలో పిడుగుపాటుకు గొర్రెల కాపరి మల్లయ్య మృతి చెందారు. అచ్చంపేటలో కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిచిపోయింది. బిజినేపల్లి, తాడూరు, తెలకపల్లి మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పాలమూరులో కలెక్టరేట్ వద్ద బస్ స్టాప్ షెడ్ గాలివానకు రోడ్డు మీద పడింది. హబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో దాదాపు అరగంట పాటు ఈదురు గాలులతో వర్షం పడింది. బైపాస్‌లో పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. కార్లు ద్విచక్ర వాహనాలకు నష్టం వాటిల్లింది. వనపర్తి జిల్లాలో భారీగా ఈదురు గాలులు, గాలివాన, వడగళ్ల వర్షంతో వరికి నష్టం జరిగిందని రైతులు వాపోయారు. అచ్చంపేట మండలంలోని బుడ్డ తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గిరిజన రైతు మోత్యకు చెందిన రెండు పశువులు పిడుగు పడి మృతి చెందాయి. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం సమయంలో వ్యవసాయ పొలంలో చెట్టుకు కట్టేసి ఉన్న పశువులపై ఒక్కసారిగా పిడుగు పడటంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. వ్యవసాయం కోసం ఇటీవలే రూ.1.10 లక్షల వ్యయంతో రెండు పశువులను కొనుగోలు చేసినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని కోరాడు.

పెంచిన పెట్రో ధరలను రద్దుచేయాలని తాళ్ళతో ఆటోను లాగుతూ పివైఎల్-ఐ.ఎఫ్. టి.యు.ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ అనుబంధ పివైఎల్(ప్రగతి శీల యువజన సంఘం), భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు.) ఆధ్వర్యంలో 2026, మే-22, శనివారం రోజున కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ పివైఎల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ కె.చిన్నిప్రసాద్ అధ్యక్షతన ఆటోను, ఆటోపైన గ్యాస్ సిలిండర్ ను తాళ్ళతో కట్టి ప్రధాన రహదారుల గుండా ప్రదర్శన నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల దోపిడీకి పెద్దపీట వేస్తూ, సామాన్య పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలపై పెట్రో ధరలను పెంచి, నడ్డివిరచడాన్ని తీవ్రంగా ఖండించారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రోజు రోజుకు అడ్డు అదుపులేకుండా పెరుగుతున్న నిత్యవసర ధరలతో పాటు పెట్రో ధరలు ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్రీ నాయకులు విజయ్ చిన్న అభి తరుణ్ అజయ్ కుమార్ బాలు బాబు సుధాకర్ ఐ ఎఫ్ టి యు నాయకులు సాగర్ అభి శాంసంగ్ లక్ష్మన్న శాంతిరాజు యువరాజు రాజశేఖర్ జయకర్ తదితరులు పాల్గొన్నారు

టిడిపి సీనియర్ నాయకుడు మృతి

హోళగుంద ఉదయంన్యూస్

మండల పరిధిలో శనివారం ఇంగల్ దళ్ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇంగళదాహల్, మాజీ సర్పంచ్ గా ఎండి హళ్లి. పెద్ద గోనే హాల్ గ్రామాలకు ఎంపీటీసీగా టిడిపి సీనియర్ నాయకుడు చంద్రన్న 72మృతి చెందిన భార్య ఒక్క కుమారుడు ఉన్నట్టు బాధాకరమన్నారు సేవలందించిన అందించిన నాయకుడు చంద్రన్న మృతి అనారోగ్యంతో మరణిం మంచి నాయకున్నికోల్పోయినవని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగరాజు అన్నారు

గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహణ...

నంద్యాల .మే 23 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

నంద్యాల జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు మరియు మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం జావళి ఎస్పీ సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నేడు సమస్యాత్మక గ్రామమైన పెసరవాయి నందు తన సిబ్బందితో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్" నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనుమానితులు మరియు నేరచరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలు తనిఖీ చేయడం జరిగింది.అనంతరం అదే గ్రామంలో ఉన్న ఫ్యాక్షన్ పికెట్ ను తనిఖీ చేయడం జరిగింది.ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అనుమానిత బెల్ట్ షాప్ లు ఇళ్లను కూడా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మహిళలు మరియు పిల్లలపై నేరాలు, ఆస్తి నేరాలు, రహదారి భద్రత/ట్రాఫిక్ నియమ నిబంధనలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ మోసాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, ఫ్యాక్షన్ మరియు రాజకీయ సంబంధిత సమస్యలు, శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలు, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత మొదలైన అంశాలపై బహిరంగ సభలు నిర్వహించారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..

మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.

పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే

మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.
ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..

అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనాసపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, పైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి పైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..

స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పొగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.
యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.
కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.
చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.

ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..

తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర

గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.
గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.
గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.
యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.
క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

పిల్లల జుట్టు తెల్లబడిందా..?

వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.
ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి. నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.
ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి.
కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.
మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.
ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..
షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, డయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.
కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హోల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.

ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ ను సిజ్ చేయాలి

ప్రభుత్వ అనుమతులు రాకముందే స్కూల్లు ఏర్పాటు చేసిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
ఆర్ పి ఎస్ ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణం లో ప్రభుత్వం నిబంధనలు కు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి అని లిఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘునాథ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులలో ఎటువంటి అడ్మిషన్స్ చేసుకోకూడదు అని జీవో ఇచ్చిన కూడా ఎమ్మిగనూరు లో మాత్రం నిబంధనలు బేఖతార్ చేస్తూ ముందుస్తూ అడ్మిషన్స్ చేసుకోవడమే కాకుండా డొనేషన్స్ రూపంలో వేల రూపాయలు ను తల్లితండ్రులు నుంచి నిలువ దోపిడీ చేస్తున్నారు. అలాగే స్కూల్స్ లో పనిచేసే టీచర్స్ కి అడ్మిషన్స్ టార్గెట్ లు ఇచ్చి అవి పూర్తి చేయాలి అని లేనిపక్షం లో ఉద్యోగం నుంచి తొలగిస్తామని టీచర్లకు స్కూల్ యాజమాన్యలు వేధిస్తున్నారు. ఇంకా కొన్ని స్కూల్స్ కి ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు రాకున్నా అప్పుడే స్కూల్స్ ని ఏర్పాటు చేసి రంగు రంగుల కరపత్రలు పంచుతు విద్యార్థులును మరియు తల్లితండ్రులు ను మోసం చేస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికి అయినా విద్య శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నిబంధనలు ను పాటించని స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోని సిజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్షంగా స్కూళ్ల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం నాయకులు నర్సింహా నాయుడు, బాబా,మహబూబ్, లక్ష్మన్న, షైక్ష తదితరులు పాల్గొన్నారు

కోలమూరులో మట్టి తవ్వకాలు

పర్మిషన్ కొంత అక్రమాలు చెరువు అంతచూసి
చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ
అక్రమంగా మట్టి తరలిస్తుంటే ప్రజాప్రతినిధులకు
అధికారులకి కనబడతాలేదా

రాజమహేంద్రవరం. ఉదయం న్యూస్

కోలమూరులో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా చెరువును తవ్వి మట్టి తరలిస్తున్నారు. మట్టి తరలింపులకి ఎటువంటి అనుమతులు లేనప్పటికీ రైతులు పేర్లతో తూత్ మంత్రంగా పర్మిషన్ తీసుకుని అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు కనుచందల్లో అక్రమ తరలింపులు జరుగుతున్నాయని పలు విమర్శలు వస్తున్నాయి. అంతటితోనే ఆగకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఓవర్ లోడుతో అతివేగంతో విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు అక్రమ మట్టి వ్యాపారస్తులు అధికార పార్టీలో కొంతమంది పేర్లు చెప్పుకుంటూ విచ్చలవిడిగా మట్టి తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ఉన్నతాధికారులు గాని స్పందించకపోవడం కొసమెరుపుతూత్ మంత్రంగా పర్మిషన్లు అక్రమంగా చెరువు మట్టి తవ్వకాలపైన రైతుల పేరుతో తూత్ మంత్రంగా పర్మిషన్లు తీసుకుని విచ్చలవిడిగా లారీలతో మట్టి తరలిస్తున్నారు. చెరువులు లోతుల పేర్లతో అక్రమంగా మట్టి అమ్ముకుని లక్షల సంపాదిస్తున్నారు. ఇంత అక్రమాలు జరుగుతున్న ఇరిగేషన్ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం నిద్ర నటిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వారు స్పందించి తక్షణమే అక్రమ మట్టిపై చర్యలు తీసుకోని పనులు నిలుపుదల చేయాలని పరువురు కోరుతున్నారు

పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కరీంనగర్ప్రజాప్రతినిధులు,వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ.విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఎస్ ఓ పిఎస్ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.
విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు:
పీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలి. ఆయుధాల నిర్వహణ, రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలి.
బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తితో పనిచేయాలి. ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలి.
డాగ్ స్క్వాడ్: హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి.హ్యాండ్లర్ మెదడు కుక్క ముక్కు, సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయి.
వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయానికి మూలమని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, ఆర్ఎస్సైలు నీలవేణి రాజు, కార్తీక్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

100 కోట్ల ల్యాండ్ ఆక్వేషన్ మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

భూములు కోల్పోయిన రైతులందరి బ్యాంకు ఖాతాల్లో జమైన డబ్బులు

ఉదయం న్యూస్ వనపర్తి

రిజర్వాయర్ల నిర్మాణంలో, కెనాల్ల ఏర్పాట్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాట్లల్లో భూములు కోల్పోయిన అన్నదాతలను అందర్నీ హక్కున చేర్చుకుంది కాంగ్రెస్ ప్రభుత్వంగత ప్రభుత్వ పాలనలో భూములు కోల్పోయి నష్టపరిహారం అందక నానా ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత అన్నదాతలందరినీ హక్కును చేర్చుకుంది నేటి కాంగ్రెస్ ప్రభుత్వంగణపసముద్రం, కర్నే తాండ లిఫ్ట్ బండరాయిపాకుల, కొంకలపల్లిలతో పాటు పలు కెనాల నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నదాతలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారాన్ని మంజూరు చేసిందికేవలం కాగితాల పైన అభివృద్ధి చూపిన గత పాలకులు అన్నదాతల అవస్థలను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది ఘనపసముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు గత ప్రభుత్వం సూచించిన నష్టపరిహారం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలు అధికంగా నష్టపరిహారాన్ని మంజూరు చేసి అన్నదాతలను ఆదుకుందిఉన్న భూములు కోల్పోయి ప్రభుత్వం మంజూరు చేసే నష్టపరిహారాన్ని కోసమే ఎన్నో రోజులలో ఎదురుచూస్తున్నామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారాన్ని అంది తమ బాధలు తీర్చిందని అన్నదాతలు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు

ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు విజ్ఞప్తి: ఈ కేవైసీ పెండింగ్‌లో ఉంచకండి

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రవళిక గ్యాస్ ఏజన్సీస్ నిరంతర గ్యాస్ సరఫరాకై తప్పక ఈకేవైసిజుశ్రీవష్తీశీఅఱఎ ఖఅశీఓ్శీబతీ ఎబర్శీఎవతీచేసుకోవాలని కోరుతోంది.
ఈ కేవైసీ ప్రక్రియను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి మా గ్యాస్ ఏజెన్సీని సందర్శించవలసిందిగా కోరుతున్నాము. ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే, గ్యాస్ సిలిండర్‌ను డెలివరీ చేయలేము.
పని పూర్తయినట్లయితే,ఈ సందేశాన్ని విస్మరించండి.
ప్రవళిక గ్యాస్ ఏజన్సీస్,
ఇండేన్ డీలర్స్, కోహెడ కోరారు.

యాదగిరిగుట్టలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాలకు భూమిపూజ: రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లాప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శనివారం అత్యంత వైభవంగా భూమిపూజ మహోత్సవం నిర్వహించారు. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు.
యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు.తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయాన్ని రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించేందుకు ఈ పాఠశాల రూపొందించబడుతోంది. ఇందులో హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ప్రత్యేక శాలలు, గోశాల కూడా ఏర్పాటు చేయనున్నారు.
ఇదే సమయంలో భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం, వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ.1.41 కోట్లతో రక్షణ పైకప్పు కానోపీ, రథశాల వైపు మాడవీధులకు అనుసంధానంగా రూ.1.35 కోట్లతో కొత్త మెట్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.
ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు నిందితురాలి అరెస్ట్?

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

మంచినీళ్ళ బండ గ్రామంలో కలకలం రేపిన బోయిని రాజ్యలక్ష్మి-రాజవ్వ హత్య ఉదంతం దొంగతనం కాదు, కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్యే చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.
కేసు వివరాలు:
మంచినీళ్ళ బండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య వ్యవసాయంతో పాటు హమాలీ పని చేస్తుంటాడు. ఇతనికి ఇద్దరు భార్యలు.పెద్ద భార్య రాజ్యలక్ష్మి, చిన్న భార్య బోయిని రాధ. ముగ్గురు కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. 21-5-2026న కనకయ్య హమాలీ పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్ళాడు.
గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి, మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడును ఎత్తుకెళ్ళినట్లు కనకయ్యకు సమాచారం అందింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.
అసలు నిజం:కేసు నమోదు చేసుకున్న అక్కన్నపేట పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగినట్లుగా సృష్టించిన సీన్‌పై అనుమానం రావడంతో విచారించగా, అసలు నిజం బయటపడింది. కుటుంబ గొడవల నేపథ్యంలో కనక్కయ్య పెద్ద భార్య యొక్క పెత్తనం ఎక్కువ అయి, ప్రతి దానికి చిన్న భార్య ను అనుమానం వ్యక్తం చేస్తూ తిడుతుండేది. 21-05-2026 పెద్ద
భార్య చిన్న భార్యతో గొడవ పెట్టుకున్నది. రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో , రాధతో ఊకె లొల్లిపెట్టుకుందని ఇంట్లో ఉన్న కర్రతో రాజ్యలక్ష్మి తలపైన చిన్న భార్య బోయిని రాధనే పెద్ద భార్య రాజ్యలక్ష్మిని తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు తేలింది.తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, జిల్లాలో దొంగలు పడుతున్నారనే విషయాన్ని ఆసరాగా తీసుకుని, తానే మెడలోని బంగారాన్ని తీసివేసి ఒక దగ్గర భద్ర పరిచి, కదలికలు లేకుండా పడి ఉన్న రాజ్యలక్ష్మి చూసి చనిపోయింది అనుకొని, ఇంటి ముందుకు వెళ్ళి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్య చేసినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించింది.

ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడానికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చి నివసిస్తూ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రారంభించినట్లు కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.
పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా నివసిస్తున్న కార్మికుల వ్యక్తిగత వివరాలు, నివాస చిరునామాలు, ఉపాధి వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు.
ఈ సందర్భంగా కొత్తపల్లి స్టేషన్ హౌస్ అధికారి ట్రైనీ సోహం సునిల్ మాట్లాడుతూ. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం వలస కార్మికుల వివరాల నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్మికులకు అవగాహన కల్పిస్తూ వారి వివరాలను నమోదు చేశారు.

దేశంలో చిన్నారుల మిస్సింగ్ కేసులపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తప్పిపోతున్న చిన్నారుల సంఖ్య ఏటా పెరగడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి.
ఇకపై చిన్నారుల మిస్సింగ్ కేసులను కిడ్నాప్ కేసులుగా నమోదు చేసి, దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం.
ప్రత్యేక పోర్టల్‌తో అఖిల భారత పోలీస్ గ్రిడ్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం.

వెరైటీ వైద్యం "రోడ్డున పడ్డ రైతు?

అనంతపురం జిల్లా రాయదుర్గం, ఉదయం న్యూస్

ప్రైవేట్ ఆసుపత్రి, ప్రభుత్వ డాక్టర్ చేసిన వైద్యానికి రోడ్డున పడ్డ రైతు ఐదు సంవత్సరాలుగా ఆ రైతుకు జరిగిన అన్యాయం పై పోరాడుతున్న ఫలితం శూన్యం.
వైద్యం వికటించిన తర్వాత వికలాంగుడుగా రైతు, వెంటనే సదరం సర్టిఫికెట్ తో పింఛన్ అందులోనూ డబ్బులు వసూళ్లు.ఆ డాక్టర్ తప్పిదాలు వల్ల పదులు సంఖ్యలో బాధితులు.ఏమైనా ఉంటే కోర్టుకు పోయి తేల్చుకోపో అంటు రైతుకు ఉచిత సలహాలు.విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు..కాళ్లు అరిగేలా కలెక్టరేట్ చుట్టూ తిరిగిన కనిపించని ఫలితం.వేల కోట్లకు అధిపతి సార్ అతని పై చర్యలు తీసుకోండి సార్ అంటు రైతు కన్నీటి ఆవేధన మీడియా ముందుకు.ఓ వైద్యుడు చేసిన నిర్వాహకం ఆ రైతు ఆవేదన.

విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి: రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగరంగ వైభవంగా పారంభం అయినా అధిక జ్యేష్ట మాసం మాసం పూజా కార్యక్రమం

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందుఅధిక జ్యేష్ట మాసం ప్రారంభంతో వైభవంగా హోమం,అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,స్వామి వారికి చిల్లుకురి మురళి క్రిష్ణ రెడ్డి ధర్మపత్ని హరిత గార్లు గంట బహుకరించడం జరిగినది,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శుక్రవారం 29/05/2026 వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కావున స్వామి కి ప్రత్యేక అభిషేకం హోమం ఉంటుంది,అలాగే స్వాతి నక్షత్ర కంకణం లక్ష్మి అమ్మ వారి గంధం అచ్చు స్వామి తాంబూలం అందిస్తారు అని తెలిపారు,అలాగే శనివారం పౌర్ణమి సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలాగే స్వామి వారికి అలంకరణ కూడా ఉంటుంది అన్ని శనివారం పౌర్ణమి చాలా అరుదు గా వస్తుంది అని అలాగే విష్ణు దేవుని కి ప్రీతికరం రోజు శనివారం కనుక స్వామి వారి అభిషేకం లో పాల్గొన స్వామి వారిని దర్శించటం వలన నవ గ్రహ శాంతి,చీడ,పీడ గ్రహ దోషాలు తొలగిపోయి ధన ప్రాప్తి,ఋణ విముక్తి,కళ్

నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోర్

ఉప్పల్ స్టేడియంలో చెలరేగిన సన్‌రైజర్స్

హైదరాబాద్:ఐపీఎల్ 2026లో మరో భారీ స్కోర్ నమోదైంది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరుగుతోన్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఆర్సీబీకి 256 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశిరచింది. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్సీబీ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అభిషేక్ శర్మ(56; 22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), ఇషాన్ కిషన్(79; 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్(51; 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆఖరిలో వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి(29?; 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ట్రావిస్ హెడ్(26) మరోసారి విఫలమయ్యాడు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 2, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్య తలొక వికెట్ పడగొట్టారు.

బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే

వేదాంత ఛైర్మన్న అనిల్ అగర్వాల్

పాట్నా:ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహార్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుంటున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే.

ఐపీఎల్‌కు విజయ్ శంకర్ ట్రాట్రా

ముంబై:టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాందించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.

విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

పెద్ది నుంచి హెల్లల్లల్లో..సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత

సూర్య కరుప్పు.. రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు

కంగనా మెడలో నల్లపూసల గొలుసు

మరోమారు వార్తల్లో కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. 'కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?', 'సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?', 'మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?' అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్

సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హళయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్

వినాయక చవితికి జైలర్-2 ?

'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా..

ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్

మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.